www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం

08 జూన్ 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# మంత్రి వర్గ విస్తరణకు

# గ్రీన్ సిగ్నల్

## కొత్తగా ముగ్గురికి చోటు

మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది ప్రయత్నిస్తున్నారు. ఎస్సీ, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటి వరకు ఎస్సీ సామాజిక వర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు.. ముదిరాజ్‌లకు కచ్చితంగా ఛాన్స్ ఇస్తామని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. అలాగే, మైనార్టీలకు కూడా కేబినెట్‌లో స్థానం లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.



కలంజ్యోతి హైదరాబాద్ ప్రతినిధి : కొంత కాలంగా తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు ఎట్టకేలకు తెరపడింది. కేబినెట్ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నేడు తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉన్నట్టు అధికారక వర్గాలు బలంగా చెబుతున్నాయి. మంత్రి వర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు దక్కనున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది మంత్రులుగా కొనసాగుతున్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. ఏడాదిన్న రకు పైగా మంత్రివర్గ విస్తరణ జరగలేదు. దీంతో హస్తం పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు ఛాన్స్ ఇవ్వాలంటూ పార్టీ అధిష్టానం చుట్టూ నేతలు చక్కర్లు కొడుతున్నారు. ఇటీవలే మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా వచ్చిన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమెను కలిసి మంత్రి పదవి కోసం ఆర్జీలు పెట్టుకుంటున్నారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు ఛాన్స్ కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఢిల్లీలో ఏఐసీసీ పెద్దలకు మొర పెట్టుకుంటున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై ఏఐసీసీ సంకేతాలు ఇచ్చింది. కాగా, నేడు మంత్రి వర్గ విస్తరణ జరిగే అవకాశం పుష్కలంగా కనిపిస్తుంది. మంత్రి వర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం రేవంత్ కోరినట్లు తెలుస్తోంది. రేపు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్న ఆ ముగ్గురు ఎవరనే దానిపై ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతుంది.



## వధూవరులకు గోపాల్ నాయక్ ఆశీర్వాదం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** నూతన దంపతులను చెన్నారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు. ఉమ్మడి ఎల్లయ్య గూడెం మాధవనగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్యమంజుల దంపతుల కుమారుడు గణేష్‌గీత దంపతుల వివాహ వేడుక నెక్కొండ మండల కేంద్రం సుమంగలి ఫంక్షన్ హాల్లో జరుగగా వేడుకల్లో పాల్గొని వధూవరులని గోపాల్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తోగరు చెన్నారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్, అక్కల్ చెడ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ బాణోత్ వీరన్న, భూక్య సురేష్, చెవ్వ వెంకన్న, శుభాన్, గుగులోత్ నాని, ఒంటరి అశోక్, పడిదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




## వధూవరులకు మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆశీర్వాదం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ఓరుగంటి కుమారస్వామి, కవిత కూతురు సుష్మ-శ్రీకాంత్ తో నర్సంపేటలోని ఓ ఫంక్షన్ హాల్ లో వివాహం జరిగింది. ఈ వివాహానికి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదించి పెద్దమ్మ తల్లి చిత్రపటం బహుకరించారు. కార్యక్రమంలో కొక్క లింగయ్య, దుగ్గొండి మండల ఉపాధ్యక్షులు సంకెళ్ల స్వామి, ప్రశాంత్, సమ్మయ్య పాల్గొన్నారు.



## పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలు

**కలంజ్యోతి, నర్సాపూర్ :** హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారింది. దుండగులు పాఠశాల తలుపులు పగలగొట్టి గదుల్లోకి చొర బడ్డారు. ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఉన్న పాఠశాల వరండాలు మందు బాబులకు అడ్డాగా మారుతుండగా, మరికొందరు ఆకతాయిలు తరగతి గదుల తలుపులు పగలగొట్టి అందులోని పుస్తకాలు, బీర్వాలను చిందరవందరగా పడేశారు. గతంలో పలుమార్లు ఇదే విధంగా జరగగా స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు పోలీసులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## కరోనా కేసులు 5,755!

**న్యూ ఢిల్లీ:** దేశంలో రోజురోజుకూ కరోనా కేసుల నమోదు తీవ్రతరం అవుతుంది. శనివారం ఉదయం వరకు యాక్టివ్ కేసుల సంఖ్య 5,755కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటన విడుదల చేసింది. 24 గంటల్లో నాలుగు మరణాలు సంభవించాయి. కేరళలో అత్యధికంగా 127 కేసులు నమదు కాగా, గుజరాత్ లో 102, పశ్చిమ బెంగాల్ లో 26, ఢిల్లీలో 73 కేసులు నమోదయ్యాయి. 24 గంటల్లో దేశవ్యాప్తంగా 391 కొత్త కేసులు నమోదయ్యాయి. గుజరాత్ లో యాక్టివ్ కేసులు 600కు దాటాయి. మహరాష్ట్రలో 577 యాక్టివ్ కేసులుండగా, 18 మంది మరణాలు నమోదయ్యాయి. పశ్చిమ బెంగాల్ లో 622 కేసులు యాక్టివ్ గా ఉన్నాయి. చత్తీస్ గఢ్ లో 41 యాక్టివ్ కేసులున్నాయి. హరియాణాలో 9 కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా ఉన్న ఆస్పత్రులలో ఆక్సిజన్ లు, వెంటిలేటర్లు, ఐసోలేషన్ బెడ్లు, మందుల లభ్యతపై ఇప్పటికే కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు మాక్ డ్రిల్ లు నిర్వహించారు. 2023 మేలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కొవిడ్-19ను అత్యవసర పరిస్థితి నుంచి తొలగించినట్లు ప్రకటించింది. ప్రస్తుతం పరిమిత వ్యాధిగా పరిగణిస్తున్నారు. అదే సమయంలో పలు జాగ్రత్తలు, హెచ్చరికలను చేస్తుంది.

# ఘనంగా బక్రీద్

**హత్నూరలో...**

**కలంజ్యోతి, నర్సాపూర్ :** నియోజకవర్గం వ్యాప్తంగా పలు మండలాల్లో బక్రీద్ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం బక్రీద్ ను అంతంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. ముస్లింలకు బక్రీద్ సందర్భంగా ఒకరినొకరు ఆలిగనము చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.





**ఎస్సై రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు**

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** బక్రీద్ పర్వదినం సందర్భంగా శనివారం ముస్లింలు భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. మండల పరిధిలోని పాత ముగ్దుంపురం మసీదు వద్ద ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రార్థనలో పాల్గొన్నారు. మత పెద్ద ఎండి అయ్యూమ్ ఆధ్వర్యంలో మత పెద్దలు మహ్మద్ ప్రవక్త బోధనలు వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ముస్లింలను లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**మల్యాలలో..**

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద బక్రీద్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేసి ఒకరికి ఒకరు ఆలయ్ బాలయ్ చేసుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అల్లాహు పంపిన ప్రవక్తలో ఒకరైన హజరత్ త్యాగ నిరాతికి ఈ పండుగను జరుపుకుంటారని మత పెద్దలు తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్లతో కల సాకారం

### ఎమ్మెల్యే కూచుకుళ్ల




**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారమవుతోందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తెల్కపల్లి మండల కేంద్రంలో బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇల్లు అనేది ప్రతి మనిషి కల. ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ హౌసింగ్ పథక లక్ష్యమన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి, గృహ నిర్మాణానికి ఈ మంజూరు పత్రాలు అండగా ఉంటాయన్నారు. ఇదే చైతన్యంతో నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఇల్లు అందించాలన్నదే తమ సంకల్పమన్నారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తజన సందోహం

**కలంజ్యోతి, మల్యాల :** కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు స్వామివారిని అభిషేకించి, పూలమాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేసవి సెలవులు ముగుస్తుండడంతో అంజన్న దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించుకొని, ధర్మగుండములో పుణ్య స్నానాలు ఆచరించి క్యూ లైన్ గుండా స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో అనుబంధ శ్రీబేతళ, శ్రీరామ ఆలయాలలో భక్తులతో కికిటలాడాయి. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షించారు.



## క్షీణించిన సోనియా ఆరోగ్యం



**సిమ్లా :** సోనియాగాంధీ ఆరోగ్యం క్షీణించింది. దీంతో వెంటనే ఆమెను సిమ్లాలోని ఐజీఎంసీ ఆస్పత్రిలో చేర్చారు. ఐదు రోజుల క్రితం ప్రియాంకతో కలిసి సోనియాగాంధీ సిమ్లాలోని ఫామ్ హౌస్ కు వచ్చారు. వైద్యుల బృందం ఆమెకు అన్ని రకాల పరీక్షలు చేసింది. ఈసీజీ, ఎంఆర్ఐ, ఇతర పరీక్షలు నిర్వహించారు. సాయంత్రం రక్తపోటు (బీపీ) పెరగడంతో సోనియాగాంధీని ఆస్పత్రిలో చేర్చారు. విషయం తెలుసుకున్న సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు మాట్లాడుతూ.. కొన్ని స్వల్ప ఆరోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రిలో చేరారన్నారు. ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. ఐజీఎంసీ వద్ద భారీ భద్రతను మోహరించారు. సిమ్లా నుంచి ఫామ్ హౌస్ 13 కిలో మీటర్ల దూరంలో ఉంది. తరచూ సోనియా, ప్రియాంక, రాహుల్ వేసవి సెలవులను గడిపేందుకు ఇక్కడకు వస్తుంటారు.

## నవతా ఆటో యూనియన్ అధ్యక్షుడిగా వీరారెడ్డి ఏకగ్రీవం




**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండలంలోని అమీనాబాద్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మల్లాడి వీరారెడ్డి ఏకగ్రీవం ఎన్నికయ్యారు. కమిటీ ఉపాధ్యక్షులుగా బండారి ఉప్పలయ్య, కోశాధికారి సౌరపు రాజు, సహాయ కార్యదర్శి బానోత్ పుణ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ తన నియామానికి సహకరించిన మండల నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడం సురేష్, శ్రీరంగం శీను, భిక్షపతికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మిల్కూర్ రాజు, బండారి రాజు, అమ్మ రాజు, మునుకుంట్ల రమేష్, గుగులోత్ రవి, చప్పట్ల నర్సింహం పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కంచ ఐలయ్య ఇంట్లో విషాదం



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** ప్రముఖ రచయిత ప్రొఫెసర్ కంచ ఐలయ్య ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన సోదరుడు కంచ కట్టయ్య (76) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. సోమవారం మధ్యాహ్నం వారి స్వస్థలం చెన్నారావు పేట మండలం పాపయ్యపేటలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## రక్తదానం–ప్రాణదానం



**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన గుండొజు రామచంద్రం అనే వ్యక్తి జగిత్యాల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో సర్జరీ కోసం రక్తం అవసరం కావడంతో, మల్యాల బ్లడ్ డోనార్స్ వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందుకున్న మండల పద్మశాలి అధ్యక్షుడు బోడ గోవర్ధన్ స్వచ్ఛంధంగా స్పందించి వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ కి మల్యాల బ్లడ్ డోనార్స్ తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# వావ్ సూపర్..

'ఊహలు గుసగుసలాడే' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైన ముద్దుగుమ్మ రాశి ఖన్నా మనందరికీ సుపరిచితమే. తన ఫస్ట్ మూవీతోనే ఈ బ్యూటీ యూత్ క్రష్‌గా మారిపోయింది. తన అందం, అభినయంతో కుర్రాళ్లను ఫిదా చేసింది. దీంతో ఈ భామకు వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. అలా వరుస సినిమాల్లో నటించి మంచి పాపులారిటీ సంపాదించుకున్నది. ప్రజెంట్ ఈ అమ్మడు తెలుగులో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ సరసన 'తెలుసు కదా' మూవీలో నటిస్తోంది. అలాగే బాలీవుడ్ లోనూ వెబ్ సిరీస్, ఐటెం సాంగ్స్‌లో చిందులేస్తూ ఉంది. ఓ పక్క సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ మరో పక్క నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉంటూ తన గ్లామర్‌తో హీట్ పుట్టించడంతో పాటు ఫ్యాన్స్ ఫాలోయింగ్ కూడా పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా రాశి ఖన్నా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో బ్లాక్ కలర్ డ్రెస్సులో దర్శనమిచ్చింది. కళ్లకు కాటుక పెట్టుకోవడంతో ఈ ముద్దుగుమ్మ మరింత అందంగా కనిపించింది. అలాగే వైట్ తెర వెనుక నిలబడి ఫొటోస్‌కి స్టిల్స్ ఇచ్చింది. అంతేకాకుండా వాటికి.. 'బయట అంతా మంచు, లెక్కించదగ్గ చోటంతా నిప్పు' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ ఫొటోలు కాస్తా నెట్టింట వైరల్‌గా మారాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు వావ్ సూపర్ ఉన్నావు అని కామెంట్స్ చేస్తున్నారు.



